


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 41 | 21-04-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

## కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన

## రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

2 లో..





జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు.







2

## కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సంజయ్

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌దే క్రాస్‌బ్రీడ్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బిఆర్‌ఎస్‌లో చేరబోతున్న సమయంలో తనపై వచ్చిన విమర్శలకు ఆయన తీవ్రంగా స్పందించారు.

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

### ప్రజలఆశలపై మట్టి కొట్టారు
### అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు
### హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల



గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్‌ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 2లో



2

## విజయ్- సంగీత విడాకుల వ్యవహారం

కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్ గా మారింది. ఒక వైపు రాజకీయంగా ప్రత్యర్థుల నుంచి విమర్శలు, మరోవైపు వైవాహిక బంధంలో ఒడిదుడుకులు ఇప్పుడు దళపతిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

## కావాలనే రేవంత్ సభకు పోటీ

### జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు.



వార్త 2లో



2

## బిఆర్‌ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్కరోజు వివిపి మాత్రమే

బీఆర్‌ఎస్ భవిష్యత్తు అంధకారంలో ఉందని ఎంపీ చామల కిరణ్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి బిఆర్‌ఎస్‌లో ఒక్కరోజు వివిపి మాత్రమేనని అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువని ఎంపీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరడం వాళ్ల కార్యకర్తలకే ఇష్టం లేదని తెలిపారు.

## ఇరాన్- అమెరికా శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

### చర్చలకు రావడం లేదని తేల్చిన ఇరాన్

2



## పరీక్షల వేళ కట్టుదిట్టమైన భద్రత

### సైబరాబాద్ సిపి రమేశ్ ఉత్తర్వులు

హైదరాబాద్,

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ సీపీ రమేశ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్, తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ పరీక్షల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతని పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో గుమిగూడటానికి నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ సీపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా గూడటం నిషేధమని తెలిపారు. పరీక్షా కేంద్రాల దగ్గర వందమీటర్ల పరిధిలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమలు అవుతాయని వెల్లడించారు. పోలీస్, సైనిక సిబ్బంది, హోం గార్డులకు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఉంటుందని అన్నారు. విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ విధులకు అనుమతి ఉంటుందని, అలాగే అంత్యక్రియల ఊరేగింపులకు మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ రమేశ్ స్పష్టం చేశారు.


## పశ్చిమ బెంగాల్లో అభివృద్ధి శూన్యం

### 15 ఏళ్లుగా అధికారంలో బెంగాల్ వెనకబాటు

### కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు

కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమబెంగాల్‌లో దశాబ్దానికి పైగా టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేవలం 5 నుంచి 8 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని, దేశ ఆర్థిక వృద్ధిలో 10 శాతంగా ఉన్న పశ్చిమబెంగాల్ టీఎంసీ అధికారంలోకి వచ్చాక 5 శాతానికి పడిపోయిందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను



కోరారు. సోమవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు వరుసగా మూడుసార్లు టీఎంసీకి అధికారం ఇచ్చారని, 15 ఏళ్లు అంటే అదేమంత తక్కువ సమయం కాదని చెప్పారు.

## అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో మంటలు

### ఫైర్ సిబ్బంది రాకతో తప్పిన ముప్పు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించింది. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బిల్డింగ్ సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో సెల్లార్‌లోని 15 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. తీవ్ర అస్వస్థతకు గురైన ఇద్దరిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# కెటీఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సంజయ్

## అక్రమ సంపాదనతో వచ్చిన అహంకారమని విమర్శ

**జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌దే క్రాస్‌బ్రీడ్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరబోతున్న సమయంలో తనపై వచ్చిన విమర్శలకు ఆయన తీవ్రంగా స్పందించారు. ఆయన జగిత్యాలలో మీడియాతో మాట్లాడుతూ.. తనను క్రాస్ బ్రీడ్ నాయకుడని కేటీఆర్ సంబోధించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'నేను రాజకీయ వ్యభిచారినైతే.. నువ్వు వ్యభిచార కొంప నడిపావా? గతంలో వైసీపీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్న నీదా క్రాస్ బ్రీడ్..? నాదా..?' అని కేటీఆర్‌ను నిలదీశారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ గౌడ్‌ను నిలబెట్టి.. జీవన్‌రెడ్డికి క్రాస్ ఓటేయించిన క్రాస్‌బ్రీడ్ నాయకుడు కేటీఆర్.. అక్రమ సంపాదనతో వచ్చిన అహంకారంతో మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబ అహంకారపూరిత వ్యాఖ్యలతోనే రాష్ట్రంలో వెలమ జాతి గౌరవం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేటీఆర్ రాజకీయాల్లోకి రాక ముందు నుంచే తానూ తన కుటుంబం రాజకీయాల్లో ఉన్నామన్న సంజయ్.. రాజకీయాల్లోకి వచ్చాక తన ఆస్తులు తగ్గాయే తప్ప పెరగలేదని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్కరోజు విఐపి మాత్రమే

## హరీస్ రావు ఢిల్లీ పర్యటనపై అనుమానాలు

## ఎంపీ చామల కిరణ్ రెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బీఆర్ఎస్ భవిష్యత్తు అంధకారంలో ఉందని ఎంపీ చామల కిరణ్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి బిఆర్ఎస్‌లో ఒక్కరోజు విఐపి మాత్రమేనని అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువని ఎంపీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ల కార్యకర్తలకే ఇష్టం లేదని తెలిపారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ సముచిత స్థానం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే వీఐపీ అంటూ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. జీవన్ రెడ్డిని చేర్చుకుని కాంగ్రెస్ బలహీన పడిందని చెప్పే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ మునిగిపోయే పడవ అంటూ ఎంపీ చామల కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఎంపీ చామల కిరణ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లినప్పుడు హరీశ్ వెళ్లలేదని అన్నారు. రెండవ సారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కేటీఆర్.. హరీశ్ రావు ఇంటికి వెళ్లి బ్రతిమిలాడి తీసుకువెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు కూడా హరీశ్ రావు వెళ్లలేదని ఎంపీ తెలిపారు. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారని అన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్ రావు ఢిల్లీ వెళ్లారంటూ వ్యాఖ్యానించారు. హరీశ్ రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందన్నారు. హరీశ్ భవిషత్తు ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసన్నారు.

# కావాలనే రేవంత్ సభకు పోటీ

## జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లా డుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవు తుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు జీవన్ రెడ్డికి ఎక్కడిదని అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

# విజయ్-సంగీత విడాకుల వ్యవహారం

## కేసు జూన్ 15కు వాయిదా వేసిన కోర్టు

## భరణంపై కోర్టు బయట బేరసారాలు

## ఎన్నికల అఫిడవిట్ ఆధారంగా భరణం డిమాండ్

## 35 కోట్లు మాత్రమే ఇస్తానన్న విజయ్

**చెన్నై, అక్షరకలం ప్రతినిధి**

కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్ గా మారింది. ఒక వైపు రాజకీయంగా ప్రత్యర్థుల నుంచి విమర్శలు, మరోవైపు వైవాహిక బంధంలో ఒడిదుడుకులు ఇప్పుడు దళపతినిఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విజయ్ భార్య సంగీత దాఖలు చేసిన విడాకుల పిటిషన్ పై చెంగల్పట్టు కోర్టు విచారణను జూన్ 15కు వాయిదా వేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల హీట్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిమాణాలు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే విజయ్ – సంగీత జంట పరస్పర అంగీకారంతో విడిపోయేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం చెన్నైలో ఇరువురి లాయర్లు కలిసి చర్చించినట్లు సమాచారం. విడిపోయేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అయితే సెటిల్ మెంట్ కింద ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించిన ఆస్తుల ఆధారంగా , తన ఇద్దరు పిల్లలు భవిష్యత్తు కోసం సుమారు రూ. 250 కోట్లు భరణం సంగీత కోరినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే విజయ్ మాత్రం సంగీతకు రూ. 35 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని సమచారం. కుమారుడు, కుమార్తె బాగోగులు తాను చూసుకుంటానని విజయ్ అన్నట్లు తెలుస్తోంది. అయితే విడాకుల వ్యవహారం కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోదని సమాచారం. విజయ్ నుంచి విడాకుల కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో సంగీత పిటిషన్ దాఖలు చేశారు. అందులో ఆమె పేర్కొన్న అంశాలు కోలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. విజయ్ ఒక నటితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని ఆరోపించారు. తనను మానసిక, శారీరక వేధింపులకు గురిచేశారని, కనీస ఆర్థిక స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కదలికలపై ఆంక్షలు విధించారని, మాటలతో తీవ్రంగా కించపరిచారని ఆమె వాపోయారు. తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. తన సొంత పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన విజయ్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. అయితే, సరిగ్గా ఎన్నికల ప్రచార సమయంలో ఈ విడాకుల వ్యవహారం తెరపైకి రావడం ఆయనకు ప్రతికూలంగా మారుతుందా అన్న చర్చ సాగుతోంది. మరి ఈ విడాకుల వ్యవహారం రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి మరి.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

## ప్రజలఆశలపై మట్టి కొట్టారు

## అవినీతి అక్రమాలతో

## నట్టేట ముంచారు

## హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల

**ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి**

గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాళేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాళేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్స వానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమీషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్ధిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఇరాన్- అమెరికా శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

## చర్చలకు రావడం లేదని తేల్చిన ఇరాన్

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

పాకిస్థాన్ వేదికగా అమెరికా–ఇరాన్ మధ్య సోమవారం జరగాల్సిన రెండో దఫా శాంతి చర్చలు ఆగిపోయాయి. చర్చలకు రావడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. యూఎస్ నౌకాదళం తమ కార్గో షిప్‌ను స్వాధీనం చేసుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఇరాన్ శాంతి చర్చల్లో పాల్గొనేది లేదని తేల్చి చెప్పింది. 22వ తేదీతో అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ముగియనుంది. కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసే లోపు అమెరికా–ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా శాంతి నెలకొంటుందని చాలా దేశాలు భావించాయి. అయితే ప్రపంచ దేశాల ఆశలు ఫలించలేదు. అమెరికా వైఖరి కారణంగానే శాంతి చర్చలకు వెళ్లడం లేదని టెహ్రాన్ పేర్కొంది. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి . అమెరికా తమ నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా చర్యలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, ఇస్లామాబాద్‌లో మలి విడత చర్చలకు రావడం లేదని ఇరాన్ తెలిపింది. అలాగే ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా దిగ్బంధనం కొనసాగించడం, శాంతి చర్చల నేపథ్యంలో అగ్రరాజ్యం పెట్టిన డిమాండ్లు కూడా ఇరాన్‌కు రుచించడం లేదు. ఈ నేపథ్యంలో రెండో దఫా శాంతి చర్చలు ప్రారంభం కాకుండానే విఫలమైనట్టు కనిపిస్తోంది.

# గడ్డపోతారం పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

## ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలుడు

**సంగారెడ్డి,**

సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉన్న ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో అకస్మాత్తుగా రియాక్టర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనతో ఒక్కసారిగా మంటలు పరిసర ప్రాంతాలను ఆవరించాయి. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమీప ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దట్టమైన పొగ పరిశ్రమ పరిసరాల్లో వ్యాపించింది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు ప్రారంభించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పలు ఫైర్ ఇంజిన్లు రంగంలోకి దిగాయి. పేలుడు కారణంగా ఎవరైనా గాయపడినారా లేదా అన్నది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పేలుడు ఎలా జరిగింది, రియాక్టర్‌లో ఏవైనా సాంకేతిక లోపాలున్నాయా అనే దానిపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా అనే అంశంపైనా కూడా విచారణ జరుగుతోంది. ఈ ఘటనతో గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

## కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన

## రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

**జయశంకర్ భూపాలపల్లి,**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత , భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.





అక్షరకలం

# కార్మికశాఖ మంత్రి ఇలాకాలో రోడ్డున పడ్డ కార్మికులు

## క్లాక్ టవర్ వద్ద ట్రాఫిక్ కకావికలం

భారీ వాహనం ఎంట్రీతో గంటల తరబడి నిలిచిపోయిన రాకపోకలు

నిషేధం ఉన్నా పట్టణంలోకి ఎలా? పోలీస్ నిఘాపై ప్రశ్నలు

మహబూబ్‌నగర్. ఏప్రిల్ 20. అక్షర కలం : జిల్లా కేంద్రంలోని అత్యంత రద్దీ కూడలి క్లాక్ టవర్ వద్ద సోమవారం ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తమైంది. పట్టణంలోకి భారీ వాహనం ప్రవేశించడంతో రాకపోకలు నిలిచిపోయి, గంటల తరబడి వాహనాలు కదలకుండా నిలిచిపోయాయి. దీంతో



ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర పనులపై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పగటి పూటతో పాటు సాయంత్రం వేళల్లో పట్టణంలోకి భారీ వాహనాల ప్రవేశంపై నిషేధం ఉన్నప్పటికీ, అవి ఎలాంటి అడ్డంకులు లేకుండా లోపలికి రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ట్రాఫిక్ నియమాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రధాన కూడలిలో ట్రాఫిక్ నియంత్రణలో పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడం, తగిన సిబ్బంది లేకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో భారీ వాహనాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. క్లాక్ టవర్ వంటి కీలక కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణను పటిష్టం చేసి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## ఘనంగా తుమ్మల గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మల గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బీబీనగర్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి ని శాలువాతో సన్మానించి ,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, సీనియర్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, బీబీనగర్ గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ , మండల కోఅప్షన్ మాజీ సభ్యులు ఎండీ . అక్బర్, వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్, పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, పింగల్ అన్న సేవా దల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండీ .మెయిన్ , తుమ్మల నరసింహ రెడ్డి ,యూత్ టౌన్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానంద్ గౌడ్ , బొర్ర వెంకట రెడ్డి , దేవరుప్పల శ్రీధర్, కాసుల అజయ్ కుమార్ గౌడ్ , నాని తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలి.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,20)




నారాయణపేట జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మొక్కల పెంపకం లక్ష్యాలపై జిల్లా స్థాయి పర్యవేక్షణ సమన్వయ కమిటీ సమావేశం, అలాగే చిత్తడి నేలలు డీమ్డ్ ఫారెస్ట్‌ల ( డి మెడ్ ఫారెస్ట్) పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు 12 లక్షల 71 వేల మొక్కలు నాటడం లక్ష్యం గా ఉందని, శాఖల వారీగా ఎవరెవరికి ఎంత టార్గెట్ ఉందో వాటిని చేరుకోవాలని ఆదేశించారు. వన మహోత్సవంలో నాటేందుకు పొడవాటి మొక్కలు, పూల మొక్కలు, మల్బరీ మొక్కలు, పండ్ల మొక్కలను నిల్వ చేసుకోవాలన్నారు. అన్ని శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు వెట్ ల్యాండ్ డీమ్డ్ ఫారెస్ట్ అంశం పై కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 375 చెరువుల సర్వే చేసి వాటికి సరిహద్దులు నిర్ణయించాలని తెలిపారు. రెవెన్యూ, నీటి పారుదల, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో చెరువుల సరిహద్దులను సూచించాలన్నారు. శిఖం భూములు, పట్టా భూముల వివరాలను నమోదు చేయాలన్నారు. వారం రోజుల్లో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేసుకుందాం అని, అంతలోపు ఎన్ని చెరువులకు సరి హద్దులు చేస్తారో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, అటవీ శాఖ అధికారి సత్య నారాయణ, నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ, అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20:

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ, రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్, మెప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఎదుట సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఆందోళన

సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20:



స్వయాన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఇలాకాలో తన సొంత నియోజకవర్గనికి చెందిన ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ ఆరోపించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి మందమర్రి ఏరియాలోని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, మందమర్రి సింగరేణి ఏరియా పరిధిలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, గత రెండు నెలల నుండి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల నేటి వరకు టెండర్ వేయకపోవడం వల్ల కార్మికులు ఉపాధికి దూరమై, కుటుంబ పోషణకు, ప్రతిరోజు నిత్యవసర వస్తువులకు, ఇంటి అద్దెలకు, పిల్లల చదువులకు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత కొన్ని రోజులుగా కార్మికులు మందమర్రి ఏరియాలో నిరసన కార్యక్రమాలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, నేడు మంత్రి నియోజకవర్గంలోనే సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను ఉద్యోగాల నుంచి సింగరేణి అధికారులు తొలగించడం శోచనీయమన్నారు. దీంతో కార్మికుల కుటుంబాలు, వారిపై ఆధారపడి ఉన్న సుమారు వెయ్యి మంది గత రెండు నెలలుగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సమస్యను వెంటనే పరిష్కరించి, కార్మికులందరినీ యధావిధిగా పాత పద్ధతిలో విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాన్ని తీవ్ర రూపంలో ముందుకు తీసుకపోతామని స్పష్టం చేశారు. దానికి సింగరేణి అధికారుల తోపాటు చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సంకె రవి, జిల్లా కమిటీ సభ్యులు గోమాస ప్రకాష్, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా మైనారిటీ పాఠశాల, కళాశాలల విద్యార్థులు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20:

ఇంటర్ ఫలితాలలో జిల్లా మైనారిటీ పాఠశాల, కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఆర్ఎల్సి ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా షగుఫ్తా ఫిర్దౌస్ లతో కలిసి మైనారిటీ విద్యాసంస్థల విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లాలోని బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూరు మైనారిటీ పాఠశాల, కళాశాలలలో 2025-26 సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులలో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోనే 2వ స్థానంలో మైనార్టీ విద్యార్థులు నిలువడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించడంలో అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ తహరుద్దీన్, అకాడమిక్ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల ప్రిన్సిపల్ సంధ్యా, బెల్లంపల్లి ప్రిన్సిపల్ యండినీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేపట్టాలి

ఎఫ్ఎస్సిఎస్ అల్లీపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్ లను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 20:



ఈ రోజు చిన్నకోడూరు మండలం మేడిపల్లి, చౌడరాం, ఎల్లమ్మజాలు, చెల్కలపల్లి గ్రామాలలో టంఎం అల్లీపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్ ను ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు, హమాలీలు, సమక్షంలో అధికారులతో చైర్మన్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో గతంలో జరిగిన సమస్యలు పునరావృతం కాకుండ కొనుగోలు చేపట్టలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల సర్పంచ్ లు నాగార్జున రెడ్డి, వాసుదేవ దేవా చారి,రేఖ సంతోష్ ,డైరెక్టర్ లు పాకాల భూపతి రెడ్డి, సింగిరాల లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదుగాని లహరి, నాయకులు గొట్టిపర్తి చంద్, మేడుపల్లి శ్రీకాంత్,వార్డ్ మెంబెర్, గొట్టిపర్తి మౌనిక, వార్డ్ మెంబెర్ రామకృష్ణ నవీన్, ఏఈఓ లు ఎస్ సి ఎస్ సీఈఓ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 23,24,25 తేదీలలో కొత్తగూడెం లో జరిగే తెలంగాణ రైతుసంఘం (ఏఐకేఎస్)రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి. --- సిపిఎం రాష్ట్ర నేత ఏజే రమేష్.

అక్షర కలం / ఇల్లెందు.



ఏప్రిల్ 23, 24,25 తేదీలలో కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, మహిళా బిల్లుకు డిలిమిటేషన్కు లింకుపెట్టి మహిళ పట్ల బిజెపి తనకున్న కపట ప్రేమను గుర్తించిన మహిళ లోకం ఓటుతో బుద్ధి చెప్పాలని సిపిఎం రాష్ట్ర నేత ఏజే రమేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏలూరి భవన్లో సిపిఎం మండల కమిటీ షేక్ ఖాదర్ అధ్యక్షతన సోమవారం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర నేత ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3 వ మహాసభలు ఈ నెల 23,24,25 తేదీలలో కొత్తగూడెం క్లబ్ లో జరగనున్నట్లు ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక ను రూపొందించుకొని దాని అమలు కోసం ప్రభుత్వం పై వత్తిడి తెస్తోందనీ ఆదిశగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చె కాకలు తీరిన రైతు నేతలు 3రోజులు మేధో మదనం జరుపనున్నారని ఆయన అన్నారు. అధికారం లో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును గతం లోనే పార్లమెంటు లో ఆమోదింప చేసుకున్నారని, మళ్ళీ ఇపుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అంటూ దాంతోపాటు దక్షణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా డీ లిమిటేషన్ బిల్లు కూడా పెట్టడం సరికాదని, మహిళా బిల్లు పాతపద్ధతి లోనే అమలు చేయాలని,దానికి ప్రతిపక్షాలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చాయని నేడు కూడా మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని విపక్షాలు చెబుతున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా లు చర్చను పక్క ధోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు,సుల్తానా,మాదారపు వెంకటేశ్వర్లు సర్వన్ కుమార్,సంధ్య, వెంకటమ్మ, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్,,తెల్లం.వెంకట్రావు, సర్పంచ్ పూనెం.కృష్ణదొర,

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం సుభాష్ నగర్ కాలనీలో మరియు ముత్రాజ్ బజార్ కాలనీ లో ఇందిరమ్మఇల్లుగృహప్రవేశకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు మరియు సర్పంచ్ పూణెం.కృష్ణ దొర, గూడూరి.రావ ఋ,వ ఎరియ ఎపసుపులేటి.రమాదేవి,గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశసందర్భంగావారికుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల కోరిక నెరవేరుతున్న సందర్భంగా ప్రజలు రాష్ట్రముఖ్యమంత్రివర్యుల ఎఎనుమల.రేవంత్ రెడ్డి,కి,ఉపముఖ్యమంత్రి వర్యులుమల్లు.భట్టి విక్రమార్కకి రెవెన్యూ - గృహ నిర్మాణ శాఖమంత్రి వర్యులు పొంగులేటి. శ్రీనివాసరెడ్డి,కి



స్థానికఎమ్మెల్యేడాక్టర్,,తెల్లం.వెం కట్రావు,కిహృదయపూర్వకధన్యవాదాల ఎతెలియజేశారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యేనిగూడూరిరాముమరియుపసుపులేటి రమాదేవి గారి కుటుంబ సభ్యులుశాలువాతోసత్కరించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,యూత్నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

**ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది.**

ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడిగా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్దంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణ్రాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని



కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి....

## - రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి.....

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 20(అక్షర కలం):-**



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మోప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్, మోప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహితీకి గుర్తింపుకు కృషి

**హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం**

**తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20:**



అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహిత్యం తో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడం తోపాటు తెలుగు ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతిభ గల వ్యక్తుల ప్రతిభాపాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు. అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారిని పలు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారీ కత్రోజు, దైవజ్ఞ శర్మ, సూరేపల్లి విజయ ల తోపాటు విశిష్ట అతిథులుగా స్వరవాహిని విద్యా మందిర్ సంగీత శిక్షణాలయం చైర్మన్ సిహెచ్ ప్రసన్న లక్ష్మీ, శ్రీ లలిత నృత్యాలయం చైర్మన్ ఎం లలిత, సాఫ్ట్వేర్ రంగానికి చెందిన రంగ ప్రసన్న కుమారి, మువ్వ డ్యాన్స్ అకాడమీ కొండ్ర రమాదేవి, సన్నమూరి శ్రీనివాస్, రచయిత తూముల మణికోట రాజశేఖర్, గాయకులు కుందారం సంజయ్, జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు జి ఉమాదేవి, జై భీమ్ పార్టీ లీగల్ అడ్వైజర్ మంజుల పూజారి, మాచవరం నరసింహ సాయి శ్రీనివాస్, దీపక్ లు, పలువురు అతిథులు హాజరై, అవార్డు గ్రహీతలకు, పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలకు చెందిన వివిధ పురస్కారాలతో సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విభాగంలో జిల్లా కు చెందిన పబ్లిక్ టివి జర్నలిస్ట్ గరిగే సుమన్ ను జాతీయ పురస్కారంతో ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు, అవార్డు గ్రహీతలు, పలువురు వక్తులు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ, వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణలో సంక్షేమవారం పకడ్బందీగా చేపట్టాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20:**



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి సంక్షేమవారం కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, సంక్షేమ వారంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను వంటశాల, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. వంటశాలను పరిశీలించి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి శుభ్రతతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సిద్ధం చేయాలని, పరిసరాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిపై జిల్లా విద్యాశాఖాధికారి, సహాయ ఇంజినీర్ తో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి చదువు, వసతి, ఆహారం వంటి అంశాలపై వివరాలు తెలుసుకుని ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వారం ప్రత్యేక అధికారి, మండల విద్యాధికారి పద్మజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,20)**



నారాయణపేట జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మొక్కల పెంపకం లక్ష్యాలపై జిల్లా స్థాయి పర్యవేక్షణ సమన్వయ కమిటీ సమావేశం, అలాగే చిత్తడి నేలలు డీమ్డ్ ఫారెస్ట్‌ల ( డి మెడ్ ఫారెస్ట్) పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు 12 లక్షల 71 వేల మొక్కలు నాటడం లక్ష్యం గా ఉందని, శాఖల వారీగా ఎవరెవరికి ఎంత టార్గెట్ ఉందో వాటిని చేరుకోవాలని ఆదేశించారు. వన మహోత్సవంలో నాటేందుకు పొడవాటి మొక్కలు, పూల మొక్కలు, మల్బరీ మొక్కలు, పండ్ల మొక్కలను నిల్వ చేసుకోవాలన్నారు. అన్ని శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు వెట్ ల్యాండ్ డీమ్డ్ ఫారెస్ట్ అంశం పై కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 375 చెరువుల సర్వే చేసి వాటికి సరిహద్దులు నిర్ణయించాలని తెలిపారు. రెవెన్యూ, నీటి పారుదల, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో చెరువుల సరిహద్దులను సూచించాలన్నారు. శిఖం భూములు, పట్టా భూముల వివరాలను నమోదు చేయాలన్నారు. వారం రోజుల్లో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేసుకుందాం అని, అంతలోపు ఎన్ని చెరువులకు సరి హద్దులు చేస్తారో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, అటవీ శాఖ అధికారి సత్య నారాయణ, నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ, అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# చదరంగం పోటీలను విజయవంతం చేయండి

**మందమర్రి, ఏప్రిల్ 20 అక్షర కలం:**

పట్టణంలోని బురదగూడెం లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 24న మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన క్రీడాకారులకు నిర్వహించా అండర్ - 7,11 సెలక్షన్స్, ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను సద్వినియోగం చేసుకుంటూ, విజయవంతం చేయాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, రాష్ట్ర చెస్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి కృష్ణ చైతన్య ఆచార్య, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చదరంగం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు సోమవారం ప్రకటనలో కోరారు. రాష్ట్ర చెస్ అసోసియేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు ఏప్రిల్ 26న హైదరాబాద్ లో నిర్వహించా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా అండర్- 7, 9, 11, 13, 15, 17 విభాగాల నుండి గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, ప్రోత్సాహక బహుమతులతో సత్కరించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనేందుకు ప్రవేశ రుసుము 250 రూపాయలు చెల్లించాలని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు



తమ లంచ్ బాక్స్ వెంట తీసుకొని రాగలరని సూచించారు. అదేవిధంగా ఎవరూ చెస్ సెట్లు తీసుకొని రాకూడదని, అందరికీ చెస్ బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాల్సిందిగా సూచించారు. మరిన్ని వివరాలు బి ప్రశాంత్ కుమార్ సెల్ నెంబర్ 6305502409 ను సంప్రదించాలని తెలిపారు.

# గద్వాల్ ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు పంపిణీ - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్.,

## మండే ఎండలో విధులు నిర్వర్తించే పోలీసులకు ఉపశమనం... సేవాభావానికి నిదర్శనం

**గద్వాల్ అక్షర కలం**



జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., గారు ఆదర్శప్రాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండే ఎండలో నిరంతరం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు (సన్ గ్లాసెస్) పంపిణీ చేసి వారికి ఉపశమనం కలిగించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసుల సేవలు సమాజానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎండలో గంటల తరబడి విధులు నిర్వర్తించే సమయంలో కళ్ల రక్షణ ఎంతో అవసరమని, ఈ కళ్లద్దాలు వారి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు విధుల్లో మరింత చురుకుదనాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.


అలాగే ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. తగిన రక్షణ చర్యలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నరేష్, విద్యాసాగర్, ఆర్ ఎస్సై బాలచంద్రుడు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# రియాన్ పరాగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రియాన్ పరాగ్ ఫోజు కొట్టడం తప్ప రాణించింది ఏం లేదని మండిపడ్డాడు. కెప్టెన్‌గా.. బ్యాటర్‌గా అతను దారుణంగా విఫలమయ్యాడని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరుసగా నాలుగు విజయాల తర్వాత తొలి ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రియాన్ పరాగ్ చెత్త కెప్టెన్సీతోనే రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. 'రియాన్ పరాగ్ జట్టులో ఫోజు కొట్టడానికే ఉన్నాడు. స్టైల్‌గా బ్యాటింగ్‌కు వచ్చి త్వరగా ఔటయ్యాడు. ప్రెజెంటేషన్ వేడుకలో మాట్లాడి వెళ్లిపోయాడు. అంతా ఫోజు కొట్టడం తప్పా మరేమీ చేయలేదు. జడేజా వంటి సీనియర్ బౌలర్‌కు బౌలింగ్ ఇవ్వలేదు. ఎందుకని అడిగితే.. రవి బిష్ణోయ్‌నే సన్‌రైజర్స్ బ్యాటర్లు చితక్కొట్టారని, లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మెరుగ్గా ఆడుతుండటంతో బౌలింగ్ ఇవ్వలేదని చెప్పాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్.. లెఫ్టార్మ్ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకూడదనే రూల్ ఏమైనా ఉందా? ఇది అసంబద్ధం.సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ముఖ్యంగా ప్రఫుల్ హింగే తొలి ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. ఇషాన్ కిషన్ కెప్టెన్సీ కూడా చాలా బాగుంది. వారికి నలుగురు యువ బౌలర్లున్నారు. వారితోనే రాజస్థాన్ రాయల్స్‌ను ఆలౌట్ చేశారు. అద్భుతం.'అని క్రిష్ శ్రీకాంత్ కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 216 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్(44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 91) తృటిలో శతకం చేజార్చుకోగా.. హెన్రీచ్ క్లాసెన్(26 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 40), నితీష్ కుమార్ రెడ్డి(13 బంతుల్లో 4 సిక్స్‌లతో 28), సలీల్ అరోరా(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/37) రెండు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

## రాజస్థాన్‌పై వ్యూహం

# బాగా పని చేసింది


### సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ఇషాన్ కిషన్



సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక సారథి ఇషాన్ కిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకుని, కేవలం ఫీల్డర్‌గా మైదానంలో ఉండాలని నిశ్చయించుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ మార్పు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడమే కాకుండా, బౌలర్లతో కమ్యూనికేషన్ సమస్యను కూడా తీర్చిందని ఆయన వెల్లడించాడు. సాధారణంగా ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలు వికెట్ల వెనుక ఉండి జట్టును అద్భుతంగా నడిపించేవాడు. అయితే తాను ధోనీని కాదని, వికెట్ కీపింగ్ చేస్తూ బౌలర్లను నియంత్రించడం తనకు సవాలుగా మారుతోందని ఇషాన్ కిషన్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. కీపింగ్ గ్లౌజులు ధరించినప్పుడు బౌలర్ల వద్దకు వెళ్లి ప్రణాళికలు చర్చించడానికి సమయం సరిపోవడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అందుకే సలీల్ అరోరాకు కీపింగ్ బాధ్యతలు అప్పగించి, తాను ఫీల్డింగ్‌లో ఉంటూ బౌలర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపిస్తున్న ఇషాన్, ఫీల్డర్‌గా ఉండటం వల్ల బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం సులభమైందని తెలిపాడు. "కెప్టెన్‌గా బౌలర్లతో మాట్లాడటం చాలా ముఖ్యం. ఫీల్డింగ్‌లో ఉంటే వారు ఏ బంతి వేయాలనుకుంటున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్ సెట్ చేయవచ్చు. రాజస్థాన్‌పై ఈ వ్యూహం బాగా పనిచేసింది" అని మ్యాచ్ అనంతరం ఇషాన్ పేర్కొన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే పద్ధతిని కొనసాగించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశాడు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ త్వరగా అవుట్ అయినప్పటికీ, ఇషాన్ కిషన్ 91 పరుగులతో బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. జట్టు బ్యాటింగ్ సామర్థ్యంపై ఆయన ధీమా వ్యక్తం చేశాడు. "మా జట్టులో ప్రతి మ్యాచ్‌లోనూ 200 పైగా పరుగులు చేసే సత్తా ఉంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఒకసారి కుదురుకుంటే జట్టు స్కోరును 260 నుంచి 270 వరకు తీసుకెళ్లగలడు. అందుకే అతడిని తన సహజ సిద్ధమైన ఆటను ఆడనిస్తున్నాం. తర్వాతి మ్యాచ్‌లో అతను మరింత కసితో ఆడతాడని నమ్ముతున్నాను" అని ఇషాన్ వివరించాడు. కెప్టెన్సీ భారంతో బ్యాటింగ్ లేదా ఫీల్డింగ్‌లో ఇబ్బంది పడకుండా, జట్టు గెలుపు కోసం తన వ్యక్తిగత బాధ్యతలను మార్చుకోవడానికి సిద్ధపడటం ఇషాన్ కిషన్ పరిణతికి నిదర్శనం. ఈ కొత్త వ్యూహం సన్‌రైజర్స్‌కు ఈ సీజన్‌లో మరిన్ని విజయాలను అందిస్తుందో లేదో వేచి చూడాలి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA



# అన్ని షేడ్స్‌లో నటించాల్సిందే: రాశి




ఒకప్పుడు హీరోయిన్‌గా మెరిసిన రాశి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సందడి చేస్తున్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన కొత్త సినిమా 'పాపం ప్రతాప్' మూవీ సక్సెస్ మీట్‌లో అడిగిన ప్రశ్నలకు రాశి సమాధానాలిచ్చారు. 'నిజం సినిమాలో మీరు నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించారు. తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు' అని ప్రస్తావించగా.. అది నెగెటివ్ అవుతుందని అనుకోలేదన్నారు. 'ఏ సినిమాలో ఎలాంటి పాత్ర కావాలన్నది నేను నిర్ణయించను. 'మిమ్మల్ని అనుకొనే ఈ సినిమాలోని పాత్ర రాశాను' అని పాపం ప్రతాప్ దర్శకుడు చెప్పారు. ఇలా ఎవరు చెప్పినా.. ఆయా పాత్రలు నచ్చితేనే నటిస్తా. అది పాజిటివ్ క్యారెక్టరా? నెగెటివ్ రోలా? అనేది పట్టించుకోను. ఏదైనా ఒకటే. ఓ నటిగా అన్నిరకాల షేడ్స్ ఉన్న రోల్స్ ప్లే చేయాలి. ఆ ఉద్దేశంతోనే 'నిజం'లో నటించా. కానీ, ఆ పాత్ర అంతగా నెగెటివ్ అవుతుందని అనుకోలేదు. ఇకపై ఏ రోల్ అయినా ప్రేక్షకులు అంగీకరించేవిధంగా ఉంటేనే చేస్తాను అని తెలిపారు. మహేశ్‌బాబు హీరోగా దర్శకుడు తేజ తెరకెక్కించిన చిత్రం 'నిజం'. ఇందులో గోపీచంద్ విలన్‌గా నటించారు. రాశి కూడా నెగెటివ్ ఛాయలున్న పాత్రలో కనిపించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కథానాయికగా రాణిస్తున్న సమయంలో ఇలాంటి రోల్ చేయడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపింది. 2003లో ఈ మూవీ రిలీజ్ అయింది. 'పాపం ప్రతాప్' విషయానికొస్తే.. తిరువీర్ హీరోగా ఎస్పీ దుర్గా నరేశ్ రూపొందించారు.



# శౌర్యువ్ దర్శకత్వంలో ....విజయ్ కొత్త ప్రాజెక్ట్

ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజండ్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.



# వారణాసి కోసం పాట చిత్రీకరణ

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# యాదగిరిగుట్ట కొండపై దుకాణాలకు "టెండర్ల" సెగ

వర్తక సంఘం గుత్తాధిపత్యానికి చరమగీతం పాడాల్సిందే.!

దేవస్థాన ఆదాయానికి గండి కొడుతున్న 'కొందరు' నేతలు

వచ్చే నెలతో ముగియనున్న గడువు

వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్

టెండర్లు వేస్తే ఏడాదికి రూ. 20 నుండి 30 కోట్ల అదనపు ఆదాయం

స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కలెక్టర్, ఈఓలకు వినతి

**అక్షరకలం యాదాద్రి భువనగిరి**

తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఇప్పుడు ఒక కీలక చర్చకు వేదికైంది. కొండపై ఏళ్ల తరబడి తిష్టవేసిన వర్తక సంఘం దుకాణాలకు స్వస్తి పలికి, బహిరంగ టెండర్లు నిర్వహించాలని స్థానిక నిరుద్యోగులు, వ్యాపారస్తులు భక్తులు గళమెత్తుతున్నారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలని, పారదర్శకమైన టెండర్ల ద్వారా దేవస్థాన ఆదాయాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

**వర్తక సంఘం పేరిట 'శాశ్వత' వ్యాపారాలా..?**

దేవస్థానం కొండపై వర్తక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న 112 తాత్కాలిక దుకాణాల్లో ప్రస్తుతం 10 దుకాణాలు ప్రధానంగా నడుస్తున్నాయి. వీటి గడువు వచ్చే నెల 31 నాటితో ముగియనుంది. అయితే, ప్రతి ఏటా ఇతర



ప్రాంతాల్లోని దుకాణాలకు టెండర్లు పిలుస్తున్న అధికారులు, కొండపై ఉన్న ఈ దుకాణాల విషయంలో మాత్రం మౌనం వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దుకాణాలు కొన్ని కుటుంబాలకే పరిమితం కావడం, వారు రాజకీయ అండదండలతో దశాబ్దాలుగా ఇక్కడే పాగా వేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రూ. 30 కోట్ల ఆదాయానికి గండి.!**

కొండపై ఉన్న షాపులకు బహిరంగ టెండర్లు నిర్వహిస్తే ఏటా దేవస్థానానికి సుమారు రూ. 20 నుండి 30 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం వర్తక సంఘం నేతలు నామమాత్రపు రుసుములతో దేవస్థాన ఖజానాకు గండి కొడుతున్నారని, ఈ సొమ్ము భక్తుల సౌకర్యార్థం వినియోగిస్తే క్షేత్రం మరింత అభివృద్ధి చెందుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**నిరుద్యోగుల ఆశ.. ఉపాధి దిశ.!**

కొండ కింద అన్నదాన కాంప్లెక్స్ వద్ద గత ప్రభుత్వం నిర్మించిన 112 షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలకు కూడా తక్షణమే టెండర్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనివల్ల వేలాది మంది స్థానిక నిరుద్యోగ కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది. "కొందరు వ్యాపారులు పూటకో రాజకీయ పార్టీని మారుస్తూ, పైరవీలు చేస్తూ దేవస్థానానికి నష్టం కలిగిస్తున్నారు. అందరికీ ఒకే రూల్ ఉండాలి. ముడుపులు ఇచ్చే వారికి ఒక చట్టం, లేని వారికి మరో చట్టం ఉండకూడదు" అని స్థానిక నిరుద్యోగులు మండిపడుతున్నారు.

**అధికారుల స్పందన కోసం నిరీక్షణ..**

నిబంధనల ప్రకారం ఏదైనా టెండర్ గడువు ముగియడానికి మూడు నెలల ముందే నోటిఫికేషన్ విడుదల చేయాలి. మే 31తో ముగియనున్న టెండర్లకు సంబంధించి వెంటనే ప్రకటన జారీ చేయాలని జిల్లా కలెక్టర్, దేవస్థాన ఈఓను పట్టణ ప్రజలు కోరుతున్నారు. పారదర్శకత లేని వర్తక సంఘం పెత్తనాన్ని రద్దు చేసి, సామాన్య వ్యాపారస్తులకు అవకాశం కల్పించడమే ధ్యేయంగా అధికారులు అడుగులు వేయాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది.

**పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలి....**

కొడాలి వెంకటేష్ (వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు)



యాదగిరిగుట్ట కొండపై జరిగే అక్రమాలపై అధికారులు ఉక్కుపాదం మోపాలని వినియోగదారుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. దేవస్థానంలో స్వామి వారి ప్రసాదాల తయారిలో, దుకాణాలు టెండర్లలో జరిగే అవకతవకలను అరికట్టాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమునకు పాలక మండలిని (ట్రస్ట్ బోర్డు) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## జన భాగస్వామ్యంతోనే 'స్వచ్ఛ... హరిత నల్గొండ'

మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర






**అక్షరకలం నల్గొండ**

నల్గొండ నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఆయన నగరంలోని 12, 27, 28వ డివిజన్లలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోడ్ల స్వీపింగ్, డ్రైన్లలో సిల్ట్ తొలగింపు, డోర్ టు డోర్ చెత్త సేకరణ తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా కమిషనర్ క్షేత్రస్థాయి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్, చెత్తను తక్షణమే తొలగించి, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతిరోజూ రహదారుల స్వీపింగ్ పనులు నిరంతరం కొనసాగాలని, కమర్షియల్ ఏరియాల్లో ప్రతిరోజూ విధిగా చెత్త సేకరణ జరగాలని సూచించారు. ప్రతి ఇల్లు నుండి తడి, పొడి వ్యర్థాలను విడివిడిగా సేకరించాలి. దీని ద్వారా 'జీరో ల్యాండ్ ఫిల్లింగ్ ' లక్ష్యాన్ని సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇంటి చెత్తను శానిటేషన్ వాహనాలకే ఇవ్వండిని, నల్గొండను పరిశుభ్రంగా ఉంచలని కమిషనర్ పౌరులకు పిలుపునిచ్చారు. వ్యర్థాలను వీధుల్లో, ఖాళీ స్థలాల్లో లేదా డ్రైన్లలో వేయడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. "స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. ప్రజల సహకారం లేకుండా స్వచ్ఛ నల్గొండ సాధ్యం కాదని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ, ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని శానిటరీ సూపర్వైజర్లను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గారి మార్గదర్శకాల మేరకు నగర అభివృద్ధికి కార్పొరేషన్ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్, శానిటరీ జవాన్ కె. పరశురామ్, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పిల్లల మేధోవికాసానికి ఆటపాటలతో కూడిన విద్యే కీలకం: సిడిపిఓ చంద్రకళ

**అక్షరకలం దేవరకొండ**

'పోషణ్ పక్షం' కార్యక్రమంలో భాగంగా సోమవారం షెరీపల్లి పెద్ద తండా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిడిపిఓ చంద్రకళ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. స్థానికంగా దొరికే ఆకుకూరలు, కాయగూరలు, సీజనల్ పండ్లు మరియు సిరిధాన్యాలను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు సరైన పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. 3 నుండి 6 ఏళ్ల లోపు పిల్లలతో తల్లిదండ్రులు, టీచర్లు ఎక్కువగా మాట్లాడటం వల్ల వారి మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని చంద్రకళ గారు వివరించారు. ఆటలు, పాటలు, కథలు మరియు సంభాషణల ద్వారా పిల్లలకు విద్యను అందించాలని, దీనివల్ల వారు త్వరగా నేర్చుకుంటూ అభివృద్ధి మైలురాళ్లను చేరుకుంటారని పేర్కొన్నారు. సూపర్వైజర్ డి. చిట్టెమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున గర్భిణులు, బాలింతలు, చిన్నారులు మరియు వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు ఎక్కువగా తాగుతూ



ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావు సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, ప్రైమరీ స్కూల్ టీచర్ సామ్రాజ్యం, అంగన్వాడీ టీచర్లు శాంతాబాయి, పద్మ, సునీత, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఎస్బీఐ లో 'మాయాజాలం'

రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు

సిబ్బందిపై బదిలీ వేటు.!

**అక్షరకలం దేవరకొండ**

స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో సుమారు రూ. 2.65 కోట్ల మేర నిధుల మళ్లింపు జరిగిందన్న వార్తలు పట్టణంలో కలకలం రేపుతున్నాయి. ఇటీవల 'అక్షరకలం' దినపత్రికలో ప్రచురితమైన "ఎస్బీఐ మాయాజాలం" కథనంపై బ్యాంక్ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది.

**అసలేం జరిగింది.?**

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, బ్యాంకులోని కొందరు సిబ్బంది అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయల నిధులను పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై అంతర్గత విచారణ ప్రారంభించిన ఉన్నతాధికారులు, ప్రాథమిక ఆధారాల మేరకు సదరు సిబ్బందిపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. కుంభకోణంతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న సిబ్బందిని తక్షణమే బదిలీ చేసినట్లు సమాచారం. విచారణ పారదర్శకంగా సాగేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు రికార్డులను, లావాదేవీలను ఉన్నత స్థాయి బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. ఈ తనిఖీల్లో అక్రమాలు నిర్ధారణ అయితే నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం లేదా ఖాతాదారుల సొమ్ముకు గండి కొట్టడం వంటివి నిరూపితమైతే, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ కుంభకోణంపై పూర్తి స్థాయి నివేదిక వెలువడాల్సి ఉంది. అక్రమాలకు పాల్పడింది ఎవరైనా సరే విడిచిపెట్టే ప్రసక్తే లేదని, ఖాతాదారుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని బ్యాంకింగ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతానికి ఈ బదిలీల వ్యవహారం బ్యాంకు వర్గాల్లోనూ, స్థానికుల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. పూర్తి వివరాలు తనిఖీల అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.


అక్షరకలం
ఎస్బిఐలో "మాయాజాలం"

## బొమ్మయిపల్లి మాజీ సర్పంచ్ బండి రాములు మృతి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

భువనగిరి మండలం బొమ్మయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకులు బండి రాములు సోమవారం అనారోగ్యంతో మరణించారు. బండి రాములు మృతికి పలువురు నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. సీపీఎం నాయకులు బట్టుపల్లి అనూరాధ, దాసరి పాండు, మాయ కృష్ణ, బందేల ఎల్లయ్య, గంధమల మాతయ్య, వనం రాజు, చింతల శివ, బండి రవి, పార్వతి బాలకృష్ణ, వెంకటేశ్, కృష్ణా, దాసరి చక్రపాణి, బొడ్డుపల్లి బిక్షపతి తదితరులు బండి రాములు మృతికి సంతాపం వ్యక్తం చేశారు.



## గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా 'సంక్షేమ వారోత్సవాలు'

**అక్షరకలం దేవరకొండ**

ప్రభుత్వ ఆదేశానుసారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం దేవరకొండ తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు (20/04/2026 నుండి 26/04/2026 వరకు) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఫీణూ ఎస్.డి. డానియల్, ఎస్ఐ కె. నారాయణ రెడ్డి, ఫీూ శ్రీ సాగర్ నాయక్, మరియు మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పన, అడ్మిషన్ల ప్రక్రియ మరియు కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచండి





## మిల్లుల వద్ద అన్లోడింగ్ త్వరగా కావాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

## కొండమల్లేపల్లి, తిప్పర్తి, నార్కెట్‌పల్లి ప్రాంతాల్లో

## తహసిల్దార్ల ఆకస్మిక తనిఖీలు

## ప్రతి లారీ కదలికపై నివేదికలు ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

రబీ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల వేగవంతం తో పాటు, రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ కూడా వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్ తహసిల్దార్లు, సీనియర్ అధికారులు కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను సందర్శించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపించడం, రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడ్ చేసుకునే విధంగా ప్రత్యక్షంగా మిల్లులకు వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయా మిల్లుల వద్ద కేటాయించిన లారీలు, ధాన్యం అన్లోడ్ చేసుకున్న లారీలు, ధాన్యాన్ని అన్లోడ్ చేసేందుకు ఆగి ఉన్న లారీల వివరాలు అన్నింటిని తాసిల్దార్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేస్తున్నారని, ఎక్కడ లారీలు ఆగకుండా వెంటనే అన్లోడ్ చేసే విధంగా, అలాగే కొనుగోలు కేంద్రాల నుండి కూడా ఎలాంటి జాప్యం లేకుండా దాన్యం మిల్లులకు పంపించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు, ఆయా మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్య లేకుండా హమాలీలతో కూడా మాట్లాడడం జరుగుతున్నదని, అన్ని కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎవ్వరు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను తహసిల్దార్లు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం కొండమల్లేపల్లి తహసిల్దార్ మండలంలోని గుమ్మడవెల్లి లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్ మిల్లును, తిప్పర్తి తహసిల్దారు అని శెట్టి దుప్పలపల్లి లో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లును, ఆమనగల్ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దారు సందర్శించి ధాన్యం కొనుగోలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నార్కెట్పల్లి తహసిల్దార్ బ్రాహ్మణ వెల్లేముల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా మిల్లుల వద్ద ధాన్యాన్ని తీసుకువచ్చిన లారీలు, అన్లోడింగ్ చేసిన లారీలు, ఆగి ఉన్న లారీల వివరాలు, వీటిని ఎప్పటికప్పుడు తనకు నివేదిక రూపంలో అందజేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ అనవసరంగా కొనుగోలు నిలిచిపోవడం, లేదా లారీలు లేకుండా లోడింగ్ కాకపోవడం, మిల్లల వద్ద లారీలు అన్లోడింగ్ కోసం ఆగి ఉండటం వంటివి జరగకూడదని ఆయన స్పష్టం చేశారు.

# అస్వస్థతకు గురైన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

ప్రమాదాల్లో గాయపడి, అనారోగ్యంతో హైదరాబాద్‌లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సోమవారం పరామర్శించారు. దేవరకొండ మండలం మైనంపల్లి కొర్ర తండాకు చెందిన శంకర్ నాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడి బిఎన్ రెడ్డి నగర్ లోని బృంగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి శంకర్ నాయక్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు సూచించారు. అనంతరం, అనారోగ్యంతో బాధపడుతూ లైఫ్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కంబాలపల్లి యాదయ్యను కూడా ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, యువ నాయకుడు ముచ్చర్ల శ్రీకాంత్ మరియు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

# పోలీసుల అదుపులో నిందితుడి మృతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం



సూర్యాపేటలో వృద్ధురాలు ఇరుగు పాపమ్మ హత్య, చోరీ కేసులో నిందితుడిగా గుర్తించిన సైదాచారి పోలీసుల అదుపులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పలు సందేహాలకు తావిస్తోంది. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో సైదాచారి వృద్ధురాలితో పరిచయం ఏర్పర్చుకొని మూడు తులాల బంగారు ఆభరణాలు దొంగిలించి, వాటిని మిర్యాలగూడలోని మణప్పురం గోల్డ్ లోన్‌లో కుదువ పెట్టి ఏలూరుకు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు సూర్యాపేటకు తరలిస్తున్న సమయంలో ఘటన చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన సమాచారం ప్రకారం, ఏలూరు నుంచి తరలిస్తుండగా కోదాడ సమీపంలో సైదాచారి అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అర్ధరాత్రి సుమారు 1:15 గంటలకు అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలుస్తోంది. అయితే, ఘటనకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచడం, శవపరీక్ష గదిని పోలీసులు నియంత్రణలో ఉంచి మీడియాను అనుమతించకపోవడం వంటి పరిణామాలు పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

యాదాద్రి భువనగిరి అక్షర కలం




జిల్లా కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (మైనారిటీ) పాఠశాలను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో సోమవారం భువనగిరి కేంద్రంలో కేజీబివి బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూడాలన్నారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో ఉండాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బసవేశ్వరుని స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి -అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి

అక్షరకలం నల్లగొండ

బసవేశ్వరున్ని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) వై. ఆశోక్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 893 వ బసవేశ్వరుడి జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి పాల్గొని బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బసవేశ్వరుడు సమాజంలో సమానత్వం, న్యాయం, నీతి కోసం చేసిన సేవలు అపారమని , ఆయన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి సంజీవయ్య,ఏవో మోతిలాల్, జిల్లా వీర శైవ లింగాయత్, లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజు వరప్రసాద్, కోటి ధరమ్, శెట్టి పరమేష్, కోయిలకొండ అరుణ, లింగప్ప, వినయ్ కుమార్,నాగరాజు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

## ఫైర్ స్టేషన్‌కు నూతన వాహనం అందిస్తాం

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

అక్షరకలం కోదాడ





విపత్తుల సమయంలో అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలాజీ నగర్ అగ్నిమాపక కార్యాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. కోదాడ ఫైర్ స్టేషన్‌కు త్వరలోనే సరికొత్త ఫైర్ ఇంజిన్ వాహనాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సిబ్బంది, బాలాజీ నగర్ ప్రజల కోసం కార్యాలయ ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు, స్థానిక కౌన్సిలర్ రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్, చైతన్య నాయక్ మున్సిపల్ కమిషనర్ రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలపై ఫోకస్ పెట్టండి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్

## ఈ నెల 28న ఆర్టీఐ కమిషనర్ల రాక

## అధికారులకు కీలక ఆదేశాలు

## పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లతో కమిషనర్ల భేటీ

## సెక్షన్ 4(1)(బి) వివరాలు సిద్ధం చేయలని అధికారులకు స్పష్టం చేసిన అదనపు కలెక్టర్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్షిస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్లో ఉంచవద్దని, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదుదారుకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ నెల 28న రాష్ట్ర సమాచార హక్కు ( ఆర్టీఐ ) కమిషనర్లు జిల్లా కేంద్రానికి రానున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు ( పి ఐ ఓలు), అప్పీలేట్ అథారిటీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులకు ఆర్టీఐ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారని, ఈ సందర్భంగా ఆర్టీఐ చట్టం అమలు విధానం, దరఖాస్తుల నిర్వహణ, సమాధానాల ప్రక్రియపై సమగ్రంగా వివరణ ఇవ్వనున్నారుని తెలిపారు. జిల్లాఅధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని, ముఖ్యంగా సెక్షన్ 4(1)(బి ) కింద వెల్లడించాల్సిన సమాచారాన్ని ముందుగానే నవీకరించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరంలో వచ్చిన ఆర్టీఐ దరఖాస్తుల వివరాలను నమోదు చేయాలని, లేనిపక్షంలో 'నిల్'గా నమోదు చేయాలని స్పష్టం చేశారు. మధ్యాహ్నం సమయంలో కమిషనర్లు పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించనున్నారని, కోర్టు కేసులు, విచారణలో ఉన్న అంశాలపై పూర్తి వివరాలతో ఫైళ్లు సిద్ధం చేసి పంపాలని, సంబంధిత పిటిషన్లను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి 104 ఫిర్యాదులు రాగా, రెవిన్యూశాఖకు 70, తక్కిన శాఖలకు 34 వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు హాజరయ్యారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నల్గొండలో నిరంతరాయంగా తాగునీటి సరఫరా

### అధికారులకు కమిషనర్ కీలక ఆదేశాలు



అక్షరకలం నల్లగొండ

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర అధికారులను ఆదేశించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పానగల్ పంప్ హౌస్ వద్ద నీటి సరఫరా సిబ్బందితో కమిషనర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రజలకు నిర్ణీత సమయానికి తాగునీటిని అందించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ సరఫరాలో జాప్యం జరగకూడదని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడైనా పైపులైన్ లీకేజీలు తలెత్తితే సిబ్బంది వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి. నీటి ట్యాంకులు, పంప్ హౌస్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. క్లోరినేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా వ్యవహరించాలి. ప్రజల నుంచి వచ్చే నీటి సమస్యల ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడమే కాకుండా, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించేందుకు నీటి పన్నుల వసూళ్లను కూడా పకడ్బందీగా నిర్వహించాలని కమిషనర్ సూచించారు. బకాయిల వసూళ్లలో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు తాగునీటి విషయంలో ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే, వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలి. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.?ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్, వాటర్ సప్లై ఫిట్టర్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీ కృష్ణ

### మున్సిపల్ కౌన్సిలర్ శ్రీలత





యాదాద్రి భువనగిరి అక్షర కలం

స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ సీ హెచ్ మురళీకృష్ణ అన్నారు. సోమవారం భువనగిరి కొత్త బస్టాండ్ ఆవరణలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "చలివేంద్రం" ను ఆయన స్థానిక కౌన్సిలర్ శ్రీలత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మురళీకృష్ణ, కౌన్సిలర్ శ్రీలత లు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి భువనగిరి సభ్యులు గత కొన్ని ఏళ్లుగా భువనగిరి బస్టాండ్ లో వేసవిలో చలివేంద్రంను ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు.ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి, కస్తూరి లక్ష్మీనారాయణ, సోమ సరస్వతి, వంగపల్లి అంజయ్య స్వామి, కుక్కడపు చంద్రశేఖర్, చింతపండు రాజు, పసుపు నూరి వాణి, బుస్సా కృష్ణవేణి, గట్టు రమాదేవి, సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, యాదగిరిగుట్ట డిపో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది వెంకటయ్య , శ్రీధర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ఆన్ చేస్తూ కరెంట్ షాక్... రైతు దుర్మరణం

గండీడ్, ఏప్రిల్ 20. అక్షర కలం : మండలంలోని పెద్దవారు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. బోరు మోటర్ స్టాటర్ ఆన్ చేస్తూ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి రైతు మృతిచెందాడు. గ్రామానికి చెందిన గొల్ల రాములు (61) ఆదివారం మధ్యాహ్నం తన పొలానికి వెళ్లాడు. సాధారణంగా చేసే విధంగా బోరు మోటర్ స్టాటర్‌ను ఆన్ చేయడానికి ప్రయత్నించగా అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగిలింది. తీవ్రంగా గాయపడిన రాములు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రాములు కుమారుడు గొల్ల కాసిం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తింటే తినండి.. లేకపోతే పోండి.!

### విద్యార్థులపై వీసీ నిర్లక్ష్యపు మాటలు

### రగిలిన మహాత్మా గాంధీ వర్సిటీ..!

### మెస్‌లో పురుగులు..

### ఎంజీయూలో విద్యార్థుల ఉవ్వెత్తున నిరసన

### -విసి నిర్లక్ష్య వైఖరి పై



## విద్యార్థుల ఆగ్రహం

అక్షరకలం నల్లగొండ

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ)లో విద్యార్థుల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకు అందించే భోజనంలో పురుగులు దర్శనమివ్వడం, దీనిపై ప్రశ్నించిన వారిని వైస్ చాన్సలర్ అవమానపరిచేలా మాట్లాడటంతో వర్సిటీ ప్రాంగణం నిరసనలతో హోరు ఎత్తింది. వివరాల్లోకి వెళ్తే.. గత కొంతకాలంగా విశ్వవిద్యాలయం మెస్‌లో వడ్డిస్తున్న భోజనం నాణ్యత అత్యంత అధ్వాన్నంగా తయారైందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వడ్డించిన అన్నంలో పురుగులు కనిపించడంతో విద్యార్థులు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. తమ ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో వర్సిటీ ప్రాంగణంలో భారీ ఆందోళన చేపట్టారు.





## వీసీ వ్యాఖ్యలపై వెల్లువెత్తిన ఆగ్రహం...

సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరగా, వైస్ చాన్సలర్ స్పందించిన తీరు అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉందని విద్యార్థి నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విశ్వవిద్యాలయ అధ్యక్షులు హనుమాన్ మాట్లాడుతూ.. వైస్ చాన్సలర్ స్వయంగా వచ్చి పరిస్థితిని సమీక్షించాల్సింది పోయి, 'వాళ్లు తినకపోతే ఏమవుతుంది ? నేను ఎవరి దగ్గర పడితే వాళ్ల దగ్గరకు రాను' అంటూ అహంకారంతో మాట్లాడటం దురదృష్టకరం" అని ధ్వజమెత్తారు. ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం వారి గౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉద్యమం ఉద్ధృతం చేస్తాం...

వర్సిటీలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా కఠినమైన నిబంధనలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అజయ్, సంపత్, సతీష్, విజయ్, వెంకటేష్, సుధీర్, అరవింద్, పృథ్వీ, సాయి, గోపి, ప్రణయ్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# బైక్‌ల దొంగ అరెస్టు....రెండు బైక్‌లు స్వాధీనం

### కొండమల్లేపల్లి పోలీసుల ఘనత.. మరొకరు పరారీ

అక్షరకలం దేవరకొండ



మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక నిందితుడిని కొండమల్లేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం: ఈ నెల 9న కొండమల్లేపల్లికి చెందిన నేనావత్ నరేష్ తన ఇంటి ముందు పార్క్ చేసిన తన బ్లాక్ కలర్ యూనికార్న్ బైక్ (టి ఎస్ 05ఎఫ్ పి 0966) దొంగతనానికి గురైందని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం పెండ్లిపాకాల ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, హాలియా వైపు నుండి వస్తున్న ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడిని ఆపి విచారించగా, సరైన పత్రాలు చూపకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కనగల్ మండలానికి చెందిన మాదగోని ముఖేష్ (30)గా గుర్తించారు. నిందితుడు తన స్నేహితుడు బంకపురం గ్రామానికి చెందిన మరొక వ్యక్తితో కలిసి నార్కెట్ పల్లి, దేవరకొండ, కొండమల్లేపల్లి ప్రాంతాల్లో మొత్తం నాలుగు బైక్‌లను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. ముఖేష్ వద్ద నుండి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఈ కేసును ఛేదించిన సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ రమేష్, క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు హేమ నాయక్, భాస్కర్, హోంగార్డ్ షబ్బీర్‌లను పై అధికారులు అభినందించారు.

# నీట్ కు ఏర్పాట్లు చేయండి-అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి

అక్షరకలం నల్గొండ

నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే 3 న నిర్వహించే నీట్ పరీక్ష పై అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పక్కాగా ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు.మే 3న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందని,జిల్లాలో మొత్తం 2,318 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎన్‌జీ కాలేజ్, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అభ్యర్థులు పరీక్షకు ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు మాత్రమే పరీక్ష కేంద్రాలకు అనుమతి కల్పిస్తామని తెలిపారు.అభ్యర్థుల సౌకర్యార్థం కేంద్రాల వద్ద తాగునీరు,మూత్రశాలలు (వాష్‌రూమ్స్),పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఏ ఎస్ పి రమేష్,నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సెంటర్ సూపర్డెంట్లు, విద్యాశాఖ మున్సిపల్ కమిషనర్ వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



# మే 9లోపు 'ఎస్ఐఆర్' మ్యాపింగ్ పూర్తి చేయండి

### సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశం

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### ప్రస్తుతం అర్బన్ లో 59%, రూరల్ లో 79% పురోగతి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ వెల్లడి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా మ్యాపింగ్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ జరిగిన అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాల్లో




అర్బన్ ప్రాంతాల్లో 59 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 79 శాతం పురోగతి నమోదైందన్నారు. బీఎల్‌వోలను ఉపయోగించి డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని, సూపర్వైజర్లు సిబ్బందితో సమన్వయం చేస్తూ పనిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలలో జవాన్ల సహకారం తీసుకుంటూ, కాలనీలలో అధ్యక్షుల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ ఎస్ఐఆర్ పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇంకా వెనుకబడిన (వీక్) ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో పని వేగవంతం చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో ఎస్ఐఆర్ (సర్ ) మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, మే 9లోపు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు.ఒడిశా రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించి 90--95 శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొంటూ, అదే స్థాయిలో తెలంగాణలో కూడా పూర్తి చేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని, పోలింగ్ స్టేషన్ వారీగా బీఎల్‌వోలు, సూపర్వైజర్లు విస్తృతంగా ఫీల్డ్ విజిట్లు చేయాలని, ఆదేశించారు.మే 9 నుంచి సెన్సస్ ప్రక్రియ ప్రారంభం కానున్నందున, ముందుగానే ఎస్ఐఆర్ పూర్తి చేసి తదుపరి కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే లక్ష్యం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# అక్షర సేద్యానికి తొలి అడుగు

## చిన్నారులను ప్రాథమిక పాఠశాలకు సిద్ధం చేయాలి

## అంగన్వాడీ సూపర్వైజర్ మల్లేశ్వరి



**అక్షరకలం నల్లగొండ**

అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లల్ని ప్రాథమిక పాఠశాలకు సిద్ధం చేయాలని అంగన్వాడీ సూపర్వైజర్ మల్లేశ్వరి అన్నారు. సోమవారం పట్టణంలోని 30 వ వార్డు ఉస్మాన్ పుర అంగన్వాడి సెంటర్లో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఆటపాటల ద్వారా చదువు నేర్పించాలని, ఆ తర్వాత పిల్లలు నేర్చుకున్న చదువును తల్లిదండ్రుల ముందు ప్రదర్శిస్తే మరింత ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. పాటలు, కథలు, ప్రాథమిక జీవన నైపుణ్యాలు చెప్పడం ద్వారా పిల్లల్లో మానసిక పెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉండేందుకు ప్రభుత్వం నుంచి అందుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణీలు బాలింతలు కూడా నుంచి ఉచితంగా అందుతున్న అంగన్వాడీ ఆహారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అజీమా బేగం, పీ సరస్వతి కే పద్మ, ఏఎన్ఎం రేణుక, సిఓ భాగ్యలక్ష్మి, ఆశ ఎండి జాహీదా అంగన్వాడి ఆయా ఖైరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కి వెళ్లిన కొడుకు.. అనంత లోకాలకు...

## విగత జీవిల పడిఉన్న కొడుకును చూసి, గుండెలవిసేలా ఏడ్చిన తల్లి దండ్రులు..

## ఏడ్పులు పెడ బొబ్బలతో హోరెత్తిన ఆసుపత్రి ప్రాంగణం.

## చూసిన ప్రతి ఒక్కరి కళ్ళల్లో నీళ్ళు ఆకదిలాయి.

**అక్షర కలం/ పినపాక.**

మణుగూరు పట్టణం ఆదర్శ నగర్ ప్రాంతానికి చెందిన నక్క దంపతులకు ఇద్దరు కుమారులు,చిన్నవాడైన నక్క హర్ష వర్ధన్ స్థానిక శ్రీ విజ్ఞాన్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతు న్నాడు.ఎప్పటిలాగే మొన్నటి రోజు శనివారం ఉదయం తల్లి దగ్గర గోరుముద్దలుతిని తన స్కూల్ బస్సులో స్కూల్ కి వెళ్ళాడు.ప్రస్తుతం వేసవికాలం కావడం తో వొంటి పుట బడులు నడుస్తున్నాయి.మధ్యాహ్నం రెండు గంటలకు అదే స్కూల్ బస్సులో ఇంటికి పయన మయ్యాడు,ఇంతలో ఏమైంది తెలియదు, తన స్నేహితుడు పీ వి కాలని కి చెందిన ఒకరు,మరొక స్నేహితుడు కలసి అక్కడ నుంచి అదే ప్రాంతానికి చెందిన రేగుల గండి చెరువు దగ్గర కు వెళ్లి సరదాగా ఈత కొడదామని ఇద్దరు పిల్లలు నీళ్లలోకి దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవ శాత్తు హర్షవర్ధన్ లోతులో కి జారి గల్లంతయ్యాడు.ఎంత సేపటికి హర్షవర్ధన్ ఆచూకీ దొరకపోవడంతో స్నేహితులు ఇద్దరు భయంతో పోలీస్ స్టేషన్ వచ్చి జరిగిన విషయం తెలిపారు. స్పందించిన సీఐ వెంటనే ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బందిని ఘటన స్థలానికి






పంపించారు.హర్షవర్ధన్ గల్లంతైన ప్రాంతాన్ని పరిశీలించి ఎస్టీఆర్ ఎఫ్ బృందం రెవిన్యూ ,ఫైర్ సిబ్బంది తో గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం చెరువు లో గల్లంతయిన హర్షవర్ధన్ ఆదివారం మధ్యాహ్నం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వారికి మృతదేహం లభ్యమైంది. కొడుకు పార్థివ దేహాన్ని చూసిన తల్లిదండ్రులు గుండెలవిసేలా రో దించారు. తల్లిదండ్రుల ఏడ్పు పెడబొబ్బలతో ఆసుపత్రి ప్రాంగణం మారుమ్రోగింది. ఇంటికి రావాల్సిన కొడుకు అంత దూరం వెళ్లాల్సిన పని దేనికి వచ్చింది, నా కొడుకుని ఆదర్శనగర్ ప్రాంతానికి పంపించాల్సింది పోయి అక్కడే ఎందుకు దిగాడు, ఎందుకు దిగుతున్నావు అని కనీసం అడగాల్సిన బాధ్యత స్కూల్ సిబ్బందికి లేదా అని తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యం తప్పిదం పై ఆగ్రహంతో హర్షవర్ధన్ మృతదేహాన్ని స్కూల్ ప్రాంగణంలోనే ఖననం చేస్తామని భీష్మించుకొని కొన్ని గంటలసేపు గేటు ముందు ధర్నా చేసి స్కూల్ ఆవరణల గొయ్యి కూడా తవ్వించారు.ఈ సందర్భంగా కొందరు వారికి కౌన్సిలింగ్ చేసి అక్కడ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి తన కొడుకు మృతదేహాన్ని తీసుకువెళ్లడం కోసం ప్రయత్నించగా పోలీసులు వచ్చి కేసు గురించి దరఖాస్తు రాసి ఇవ్వాల్సిందిగా కోరారు. ఇంతలో తల్లిదండ్రులు ముందుకు వచ్చి జరిగిన విషయం గురించి సిఐ కి దరఖాస్తు రాయించి ఇచ్చారు. దరఖాస్తు తీసుకున్న సిఐ కేసు నమోదు చేసుకొని బాడిని పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించారు.ఇంత తతంగం జరుగుతున్న శ్రీ విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తల్లిదండ్రులను పరామర్శించేందుకు రాకపోగా కనీసం అటువైపు కన్నీటి చూడక పోవడం ఆశ్చర్యం,ఏది ఏమైనా పోలీసు దర్యాప్తులో నిజ నిజాలు బయటికి వస్తాయని బాధితుల యొక్క ప్రగాఢ విశ్వసం.

# ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం: ఇల్లందులో చైతన్యవంతంగా సాగిన 'పోషక పక్వాడ'!

**అక్షర కలం / ఇల్లెందు.**

ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో అవార్డు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ఆధ్వర్యంలో "పోషక పక్వాడ" కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని వారు శారీరకంగా, మానసిక దృఢత్వంతో ఎదిగినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ అన్నారు.ఈ ఆశయ సాధనలో భాగంగా ఇల్లందు పట్టణంలోని 16,వ వార్డులో 'పోషక పక్వాడ', బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర ముఖ్య అతిథిగా హాజరై, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర తోపాటు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి లు మాట్లాడుతూ, సమాజంలో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు నిశ్శబ్ద శత్రువులని అభివర్ణించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తాము తీసుకునే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "కేవలం కడుపు నింపుకోవడమే ఆహారం కాదని,శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవడమే అసలైన పోషకాహారం" అని వారు మహిళలకు వివరించారు.



# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచాలి

## -- రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**





రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తు సోమవారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ లతో సమావేశమై ఆయా విభాగాల పనితీరు, రోగులకు అందుతున్న సేవల నాణ్యత, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంచడం అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు బాధ్యతతో, సేవా దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రోగులకు సమయానికి నాణ్యమైన చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పేషెంట్కు సంబంధించిన వివరాలు అవుట్పేషెంట్/ఇన్ పేషంట్ ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, ఫార్మసీ వివరాలు తదితర అన్ని సమాచారం తప్పనిసరిగా హెల్త్ ప్రొఫైల్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా రోగి ఎక్కడైనా చికిత్స పొందినప్పటికీ పూర్తి ఆరోగ్య చరిత్ర అందుబాటులో ఉండి, సరైన వైద్య సేవలు అందించడానికి సులభతరం అవుతుందని తెలిపారు. సైకియాట్రిక్, జెరియాట్రిక్, అడిక్షన్ మరియు ట్రాన్స్ జెండర్ రోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ సేవలు అందించాల్సిందిగా సూచించారు. ఇందుకోసం సామాజిక సోషల్ వర్కర్, కౌన్సిలర్ ను ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ డే కేర్ సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లకు తగిన వైద్య చికిత్సలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.అవుట్పేషెంట్ సేవలు (ఫ్లాం) అన్ని ఒకే చోట సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాటు చేయడానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టీజీఎంఎస్ ఐ డి సీ ఇంజనీర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా క్యాన్సర్ చికిత్స విభాగం, అడిక్షన్ ట్రీట్మెంట్ సెంటర్, జీరియాట్రిక్ విభాగాలను,క్రిటికల్ కేర్,ఫార్మసి, అవుట్పేషెంట్ సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరేంద్ర కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వసంత్ కుమార్, డా. అనిల్ కుమార్, వివిధ విభాగాల హెచ్ ఓ డీలు, టీజీ ఆన్లైన్ బృందం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలే "చిన్నారుల" కన్నతల్లులు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

## అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

**అక్షరకలం చౌటుప్పల్**







గత పాలకుల హయాంలో ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే స్వేచ్ఛ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ఉండేది కాదని, కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా ముఖ్యమంత్రితో చర్చించే సంపూర్ణ స్వేచ్ఛ ప్రజాప్రతినిధులకు ఉందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 357 మంది అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు నూతన యూనిఫామ్లను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీ టీచర్లు చేసే ఉద్యోగం పేరుకు చిన్నదైనా, వారు నిర్వహించే బాధ్యత చాలా పెద్దదని కొనియాడారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలను కన్నతల్లుల్లాగా, కంటికి రెప్పలా కాపాడుతున్న అంగన్వాడీల సేవలు వెలకట్టలేనివని, వారికి ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం, అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించారు. వారు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను రుచి చూసి, వారి నైపుణ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నగర జనరల్ సెక్రటరీ "చల్లా కృష్ణ"

**అక్షర కలం/ దానవాయిగూడెం:**





పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బత్తుల కోటేశంఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న లి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంబురు దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం టౌన్ జనరల్ సెక్రటరీ "చల్లా కృష్ణన్న " మృతుల కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, రోజు"దశదిన కార్యక్రమానికిలి " తమ వంతు సహాయంగాలి చల్లా కృష్ణన్న 5,000/ రూపాయలు కుటుంబసభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికిఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగంది .

# చిన్నకోడూరు కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వలేదు

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 20:**

నిన్న చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వచ్చిందని అధిష్టానంకు తెలియకుండా తమకు తామే ప్రకటించుకున్న కల్లూరి నర్సయ్య మరియు అతనికి సహకరించిన వారిపై పార్టీ అధిష్టానం,పీసీసీ అధ్యక్షులకు పిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇట్టి విషయం పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు జిల్లా అధ్యక్షురాలితో ఫోన్లో మాట్లాడితే వారు స్పందిస్తూ చిన్నకోడూరులో కొత్తగా మండల అధ్యక్ష పదవి ఎవరికీ ఇవ్వలేదని అలా ఎవరైనా ప్రకటించుకుంటే వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారన్నారు. అంతేకాకుండా రేపు పార్టీ అధిష్టానం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కి,పార్టీ క్రమశిక్షణ సంఘము అధ్యక్షులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయనున్నట్లు తెలియజేసారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరం,ఎఒ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నముండ్ల వినోద్,తాళ్లపల్లి రాజు, చౌడారాం గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిపర్తి చంద్, మేడిపల్లి గ్రామ అధ్యక్షులు మందపల్లీ శ్రీకాంత్, కస్తూరిపల్లీ గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రాజు,సీనియర్ నాయకులు రాచకొండ కనకయ్య, గోపు హరీ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# కొల్చారం మండలంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన...

**మెదక్/ కొల్చారం, ఏప్రిల్ 20( అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని వరిగుంతం,రంగంపేట,పైతర, గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం, సంగాయిపేటలో మంజీరా వ్యవసాయ ఉత్పత్తి దారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూమి పూజ..**

పైతరలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేశారు. కోనాపూర్ లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అన్నారు.తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ వాతావరణం లో మార్పుల వల్ల రైతులు పండించిన పంటలను కాపాడుకోవాలని సూచించారు.



**- పాల్గొన్న ప్రజా ప్రతినిధులు...**

ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు యబ్బన్నగారి రవితేజ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ చారి, సర్పంచులు మోత్కు నిర్మల మల్లేశం, అరిగే స్వర్ణలత విజయ్ కుమార్, దొడ్ల ఆంజనేయులు, పుర్ర కాంతమ్మ ప్రభాకర్, కమ్లి మోహన్, వినోద్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఆరిగె రమేష్ కుమార్, మాజీ జడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్లు, తుంకులపల్లి మురళీధర్ రావు, చిట్కుల సురేష్, ఆరే రవీందర్, ఆరట్ల సుధాకర్, సీఈఓ నవీన్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సేవలో మరో ముందడుగు, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్ 20:)

నారాయణపేట జిల్లా, లో మరికల్, అప్పంపల్లి, ఎలిగండ్ల, తిలేరు, పల్లెగడ్డ, పెద్ద చింతకుంట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్. సూర్య మోహన్ రెడ్డి , మరికల్ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విన్నతమ్మ, రాజా రెడ్డి , ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్. సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండలం తహసీల్దార్ రామకోటి, మరికల్ మండల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు రామన్ గౌడ్, జంగిడి శ్రీనివాసులు, పెండమీది రాఘవేంద్ర, సీమ గోపాల్, గొల్ల రాజు, గొల్ల ఆంజనేయులు, బోయ రఘు, పోలేముని అశోక్, గొల్ల మల్లేష్, హర్షవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి రఘుపతి రెడ్డి, శేఖర్, బొంత రామకృష్ణులు, గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,20)



మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలింపును టాస్క్ ఫోర్స్ మరియు మద్దూర్ పోలీసులు సంయుక్తంగా అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి: బి. వెంకటేష్ (తండ్రి నరసప్ప), నివాసం రాజ కాలనీ, మద్దూర్ --- చుట్టుపక్కల గ్రామాల్లో తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం సేకరించి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తుండగా, పల్లెర్ల గ్రామ శివారులో అశోక్ లేలాండ్ వాహనంలో 40 బ్యాగులు (సుమారు 12 క్వింటాళ్లు)



బియ్యం తరలిస్తుండగా తెల్లవారు జామున పట్టుకొని వాహనాన్ని మరియు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విచారణ జరిపి, డిటి పంచనామా పూర్తి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచినా, రవాణా చేసినా లేదా ఇతరులకు అమ్మినా, అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని ఘనంగా సన్మానించిన తెలంగాణ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం:



హైదరాబాద్ : ఏప్రిల్ 20, ( అక్షర కలం న్యూస్ ):

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు మంజూరు చేసినందుకు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని జోగిపేట కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులను మంజూరు చేయడాన్ని వారు స్వాగతించారు. డిజిటల్ హెల్త్ కార్డుల పంపిణీ పై సంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జోగిపేట అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్, నవీన్ కుమార్, వీరేశం, సదాశివ గౌడ్, నరసింహులు పాల్గొన్నారు.

### తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలి:

హైదరాబాద్ : ఏప్రిల్ 20,( అక్షర కలం న్యూస్ ):

తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధార సత్యం ఆధ్వర్యంలో కొత్తపేట లో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ గారు హాజరై మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం గారి నాయకత్వాన్ని గుర్తుచేశారు. అలాగే, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమ ఆశయాల సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలతో ఏర్పడిన తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ రాష్ట్ర ప్లీనరీ మే 12న హైదరాబాద్ -- జలవిహార్‌లోనిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ప్లీనరీలో రాష్ట్రంలోని ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.వి. రంగారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త రవి, జిల్లా ఉపాధ్యక్షుడు పగడాల రమణ, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పరమేష్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఫసల్‌వాదిలో వైభవంగా మహామేరు దేవాలయ ఆద్యశిలాస్థాపనోత్సవం...

## పూజా కార్యక్రమాలలో పాల్గొన్న నీలం మధు..

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సంగారెడ్డి మండలం ఫసల్‌వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ప్రాంగణం నేడు ఆధ్యాత్మిక శోభతో





విరాజిల్లుతోంది. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని, పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారి దివ్య పర్యవేక్షణలో అత్యంత అరుదైన 'మహామేరు దేవాలయ' నిర్మాణానికి ఆద్యశిలాస్థాపనోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్న ఈ ఉత్సవాలు వేద మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 8:01 గంటలకు గణపతి పూజ మరియు గురుపూజతో ఉత్సవాలు అంకురార్పణ జరుపుకున్నాయి. అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా నిర్వహించిన శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణంతో ఆ ప్రాంతమంతా భక్తి భావాన్ని నింపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుణ్యాహవాచనం, వాస్తుపూజ, నవకుంభ ఆవాహనము, పంచశిలా సంస్కారం మరియు అఘోర హోమం వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర సిద్ధాంతి మాట్లాడుతూ, భూమి పూజ నుండి శిఖర ప్రతిష్ఠ వరకు అత్యంత కచ్చితమైన ధర్మశాస్త్ర ప్రమాణాలతో ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆద్యశిలలపై భక్తులు స్వయంగా బీజాక్షరాలు లిఖించడం ద్వారా వారి వంశాభివృద్ధి జరుగుతుందని, పంచ మహాపాపాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆయన ఆకాంక్షించారు. సాయంత్రం వేళల్లో అమ్మవారి గర్భాలయ ప్రవేశం, ఆద్యశిలాస్థాపన (పంచశిలేష్టికాన్యాసం) వంటి ప్రధాన ఘట్టాలు జరగనున్నాయి. ఈ చారిత్రాత్మక నిర్మాణానికి దేవాలయ స్థపతులు శ్రీ జి. సుబ్రహ్మణ్యం, ఎస్. సెంథిల్ హేమంతాచార్యులు తమ నైపుణ్యాన్ని అందిస్తున్నారు. ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొంటున్న నీలం మధు కు ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ మహత్తర కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నప్రసాద వితరణ తీర్థప్రసాదాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# ప్రజావాణికి 28 ఫిర్యాదులు ;

### ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి ;

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,20)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పరిశుభ్రతే ఆరోగ్యం'.. మైనార్టీ కళాశాల పరిసరాలు శుభ్రంగా ఉంచండి ;

### – మైనార్టీ అధికారి ఎం.ఏ. రషీద్ ఆదేశాలు

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్ 20)

నారాయణపేటలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మైనారిటీ అధికారి ఎం.ఏ. రషీద్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కళాశాలను సందర్శించిన ఆయన, స్నానాల గదులు, మరుగుదొడ్లు, వంటగది, ప్రాంగణాలను దశ దశల వారీగా పరిశీలించారు. ఇంపాక్ట్ క్రాష్ కోర్స్ విద్యార్థులతో మాట్లాడుతూ, "పరిశుభ్రతే ఆరోగ్యానికి మొదటి ఆధారం. మరుగుదొడ్లు, ప్రాంగణాలు కచ్చితంగా శుభ్రంగా ఉండాలి" అని హైలైట్ చేశారు. ప్రిన్సిపల్ జగదీశ్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్న సందర్భంలో ఈ చర్యలు చేపట్టారు. భవిష్యత్తులో రెగ్యులర్ చెక్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.





# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు,

### జిల్లాలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు,



నాగర్ కర్నూల్ అక్షర కలం

మొదటి విడత దరఖాస్తులకు ఈనెల 23 చివరి తేదీ, నాగర్ కర్నూలు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్‌డ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్‌డ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం శ్రీనివాసులు, నేతాజీ గౌడ్, సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......, అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి, కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అక్రిడిటేష కార్డు కొరకు నమోదు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ జారి ప్రక్రియను రంగారెడ్డి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లా కు మార్చేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతంలో నాగర్ కర్నూలు జిల్లాకు గుర్తింపుగా ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బ్రహ్మగిరి, మున్నూరు లను ప్రత్యేకంగా గుర్తించి, మీడియా అక్రిడేషన్ కార్డులపై ప్రత్యేక అక్రిడేషన్ కార్డుల మంజూరు చేసేలా, కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈనెల 25వ తేదీన జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకై మొదటి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులంతా ఈ నెల 23వ తేదీలోగా మీడియా అక్రిడేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని, ఈనెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన విధంగా ఈనెల 30వ లోగా మీడియా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జె కిరణ్ కుమార్, నూతనంగా ఎంపికైన జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం శ్రీనివాసులు, నేతాజీ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి .. ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం

ఎండవేడిమినిసైతంలెక్కచేయకుండా వివిధఆదివాసిగిరిజనగ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు పెట్టుకునే ప్రతి గిరిజన కుటుంబాలకుప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే విధంగా ఐటీడీఏ యూనిట్అధికారులుకృషిచేయాలని ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారిబి.రాహుల్, అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలుస్వీకరించి,సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూములసమస్యలు,వ్యక్తిగత సమస్యలు,భూసమస్యలు,స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాలకొరకు,జీవనోపాధిపెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయంకొరకు, దీర్ఘకాలికరోగాలకువైద్యంచేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు,ట్రైకార్ రుణాలు, గిరి వికాసము ద్వారా సోలార్ సౌర విద్యుత్ కనెక్షన్లు ఇప్పించుటకు, పై చదువులుచదవడానికిఆర్థికసహాయం కొరకు,వ్యవసాయభూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.



అక్షరకలం

# బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం.



గద్వాల అక్షర కలం

కుల, మత, లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడిఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం కావాలి

గద్వాల అక్షర కలం





జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటివరకు మొత్తం 73.52 శాతం పూర్తయిందని, పట్టణ ప్రాంతాల్లో వేగవంతం కావాల్సి ఉందని అదనపు కలెక్టరు లక్ష్మీనారాయణ అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సోమవారం హైదరాబాదు నుంచి ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా జరిగిందని, తెలంగాణలోనూ వేగవంతం చేయాల్సి ఉందన్నారు. ఈఆర్ఓ లు, ఏఈఆర్వోలు మ్యాపింగ్ ప్రక్రియ విషయంలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్లకు దిశా నిర్దేశం చేస్తూ ఉండాలన్నారు. బూత్ స్థాయిలో ఆయా రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకానికి సంబంధించి ఇప్పటికే పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున వారి సహకారం తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓ లతో స్వయంగా మ్యాపింగ్ చేయించుకునేందుకు ఆసక్తి చూపితే మిగిలిన వారి మ్యాపింగ్ చేసేందుకు సులభతరమవుతుందన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ వీసీ లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 31 ఆర్జీలు



సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం..

ప్రజావాణి లో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించడం పై ఆయా అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన అర్జీదారుల నుండి అడిషనల్ కలెక్టర్ పాండు సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆయా అధికారులకు అందజేసి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పై ఆయా శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 31 పిర్యాదులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నార్వాయిపేట గ్రామానికి చెందిన ఖైరత్ పాషా తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని కొందరు అక్రమంగా మార్చి పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సాయిని శ్రీనివాస్ తనకు హాజీపూర్ మండలం దొనబండ గ్రామ శివారులో గల భూమి వివరాలను భూ భారతి పోర్టల్ లో నవీకరించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం బోయపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి సాయికుమార్ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని తమకు ఎలాంటి సమాచారం లేకుండా కొందరు విక్రయించారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్ తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గుండా రవీందర్ తల్లితండ్రుల పోషణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి అయినా తన కుమారుని నుండి ప్రతినెల నగదు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొత్త మాధవి, కొత్త కిరణ్ మానసిక దివ్యాంగులు అయిన తమకు పెన్షన్ ఇప్పించాలని వేరువేరుగా కోరుతూ అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ కు చెందిన లింగన్నపేట సత్యనారాయణ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం పోతపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి రాయలింగు తనకు గల భూమి ప్రభుత్వ రికార్డులలో తప్పిపోయినదని, నమోదు చేసి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ కార్యాలయంలో బసవ జయంతి వేడుకలు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



సోమవారం సంగారెడ్డి విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన బసవ జయంతి పూజా కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ పాల్గొన్నారు. బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నమస్సుమాంజనులు తెలియజేశారు. విశ్వగురు బసవేశ్వరుని బోధనలు నేటి మానవజాతికి ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కౌన్సిలర్లు సర్కిల్ ఎస్ ఇ ఆర్ సుధీర్ కుమార్,డిఇ టెక్నికల్ శ్రీనివాస్, ఎం మహేష్, ఏడిఇ కన్స్ట్రక్షన్ టి.శ్రీకాంత్, ఏడిఈ సివిల్,బీసీ సంక్షేమ శాఖ ప్రభు గౌడ్,మల్లికార్జున్ పాటిల్, మరియు కార్యవర్గం రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు సంగమేశ్వర్,రాజేశ్వర్ స్వామి, శివకుమార్, ఈశ్వరప్ప,వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు అధ్యక్ష కార్యదర్శులు మహిళా అధ్యక్షురాలు కార్యదర్శులు అందరూ భారీగా వచ్చి కార్యక్రమం విజయవంతం చేసినందుకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20:

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాజీవ్ నగర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. వంటశాల, సామాగ్రి నిల్వ గదిని పరిశీలించి ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆదర్శ పాఠశాలల వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైస్ హాస్పిటల్ లో కార్డియాక్ సెంటర్ ను ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సోమవారం సంగారెడ్డి లోని సన్ రైస్ హాస్పిటల్ లో కార్డియాక్,ఆరోగ్యశ్రీ సేవలను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే 100 పడకల అతిపెద్ద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సన్రైజ్ హాస్పిటల్ లో కార్డియాక్ సేవలు ప్రారంభం కావడం సంతోషదాయకమని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గుండెకు సంబంధించిన సర్జరీలు ఇప్పుడు సంగారెడ్డి లోనే అందుబాటులోకి రావడం హర్షనీయమని అత్యవసర సమయాలలో హైదరాబాద్ కి వెళ్ళకుండా ఇక్కడే చికిత్సకి అన్ని రకాల అత్యాధునిక ల్యాబ్, ఆపరేషన్ఎక్విప్మెంట్, అనుభవజ్ఞులైన డాక్టర్ రాహుల్ రెడ్డి కార్డియాలజిస్ట్ సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పేదవారికి ఉపయోగపడే ఆరోగ్యశ్రీ సేవలు కూడా హాస్పిటల్లో ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సన్ రైస్ హాస్పిటల్ ఎండి డాక్టర్ పి స్వామి గౌడ్, సంతోష్ గౌడ్ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# పసుపుల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## – ప్రభుత్వ కేంద్రాల సద్వినియోగం చేసుకుని మధ్యవర్తుల ఆధిపత్యం నుంచి తప్పించుకోవాలి ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,20)



మరికల్: మరికల్ మండలం పసుపుల గ్రామంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినితమ్మ, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నర్మద రవికుమార్ గౌడ్, ఎలిగండ్ల గ్రామ సర్పంచ్ అశ్విని నరేష్ గౌడ్, ల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ప్రారంభం ద్వారా స్థానిక రైతులు తమ వరి పంటను దూరం ప్రయాణించకుండా సమీపంలోనే అమ్మకానికి అవకాశం కల్పించబడింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'రైతు భరోసా' పథకం కింద భాగంగా ఈ కేంద్రం ఏర్పాటు చేయబడింది.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, మధ్యవర్తుల ఆధిపత్యం నుంచి తప్పించుకోవాలని, కాంగ్రెస్ నాయకులు, అధికారులు రైతులకు సూచించారు. పసుపుల గ్రామంలో వరి సాగు ప్రధానంగా జరుగుతున్నందున, ఈ కేంద్రం రైతులకు భారీ ఊరటను అందిస్తుందని తెలిపారు. కేంద్రం ద్వారా కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి) ప్రకారం పంట కొనుగోలు చేస్తారు, అందులో బోనస్‌లు కూడా జోడించబడతాయి.పసుపుల గ్రామ సర్పంచ్ నర్మద రవి కుమార్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించి, రైతులకు అభినందాలు తెలిపారు. "ఈ కేంద్రం ప్రారంభం పసుపుల రైతులకు ఒక గొప్ప బూస్ట్. వరి పంటలను మంచి ధరకు అమ్ముకోవడానికి ఇది సహాయపడుతుంది. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, ప్రభుత్వ మినహాయింపులు, రవాణా సహాయం వంటి ప్రయోజనాలను పొందాలి" అని వారు అన్నారు.ఉపసర్పంచ్ మహేష్ కుమార్ మాట్లాడుతూ, "గ్రామంలో వరి పంటలు పుష్కలంగా పండుతున్నాయి. ఇంతకు ముందు రైతులు మరికల్ లేదా దూరంగా ఉన్న మార్కెట్లకు వెళ్లి రవాణా ఖర్చులు భరించాల్సి వచ్చేది. ఈ కేంద్రం ద్వారా ఆ ఖర్చులు తగ్గించుకుని, మరింత లాభం పొందగలరు" అని తెలిపారు. పీఏసీసి ఎస్ ధన్వాద వెంకట్రాములు మాట్లాడుతూ, "ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ కేంద్రం ద్వారా గ్రామంలో ఎక్కువ రైతులు ప్రయోజనం పొందనున్నారు" అని చెప్పారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వం చేస్తున్న రైతు సంక్షేమ కృషిని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి రైతు అభివృద్ధికి దోహదపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఎలిగండ్ల గ్రామ సర్పంచ్ అశ్విని నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మి, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ ,గ్రామ పంచాయతీ సభ్యులు, స్థానిక రైతులు, యువకులు, మహిళలు ,పాల్గొన్నారు.రైతులు కేంద్రం ప్రారంభానికి సంతోషం వ్యక్తం చేశారు. మరికల్ మండలంలో ఇలాంటి మరిన్ని కేంద్రాలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

## చెట్ల నీడే చిన్నపిల్లలకు శ్రీరామరక్ష.....

– పచ్చని చిగురులు ప్రకృతికి వెలుగులు...

– పూల అందాలతో మరింత అలంకారం.....



**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 20(అక్షర కలం):-**

వేసవి ప్రారంభంతోనే ప్రకృతి మళ్లీ పచ్చని వర్ణాలతో కళకళలాడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో చెట్లు కొత్తగా చిగురించడం ప్రారంభించడంతో పరిసరాలు ఆహ్లాదకరంగా మారాయి. ఎండ తీవ్రత పెరుగుతున్న ఈ కాలంలో చెట్లపై వెలసిన పసిడి–పచ్చని ఆకులు ప్రకృతికి ప్రత్యేక ఆకర్షణను తీసుకొస్తున్నాయి. ఉదయం,సాయంత్రం వేళల్లో ప్రజలు బయటకు వచ్చి ఈ సహజ సోయగాలను ఆస్వాదిస్తున్నారు.ముఖ్యంగా రోడ్ల వెంట చిగురించిన చెట్లు పర్యావరణానికి శోభను చేకూరుస్తున్నాయి.పక్షుల కిలకిలారావాలు,తేలికపాటి గాలులు కలిసిన ఈ దృశ్యం మరింత మనోహరంగా మారుతోంది.ఇదిలా ఉండగా,రంగురంగుల పూలతో రోడ్లకు ఇరువైపులా పువ్వుల అందాలు విరబూస్తూ ప్రయాణికుల కనులకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి.పూల సువాసనలు,పచ్చని చెట్ల మధ్య కలిసిన ఈ వాతావరణం ప్రకృతిని మరింత సుందరంగా మార్చుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా చిగురించిన చెట్లు పల్లె అందాన్ని మరింత పెంచుతున్నాయి.ఈ పచ్చదనం ప్రయాణికులకు చల్లని అనుభూతిని కలిగిస్తూ సహజ వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రకృతి అందాలనుకాపాడుకోవాలంటే చెట్ల సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. వేసవిలో చెట్లకు తగినంత నీరు అందించడం,కొత్త మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని మరింత విస్తరించవచ్చని వారు పేర్కొన్నారు.

## వృత్తిని దైవ కార్యంగా భావించి కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తి.....

– మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 20(అక్షర కలం):-**

వృత్తిని దైవకార్యంగా భావించి కష్టపడి పనిచేయటమే నిజమైన దేశభక్తి అని బసవన్న గారి సందేశం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తరఫున నిర్వహించిన బసవేశ్వర 893 వ జయంతోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాది అని తెలిపారు మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తి అనే బసవన్న గారి సందేశం నేటికీ కాలానుగుణ ఔచిత్యాన్ని చాటి చెబుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మెదక్ జిల్లా .లింగాయత్ సమాజం అధ్యక్షుడు లింగన్న గారి మల్లప్ప గౌరవ అధ్యక్షులు పి.డి ఆనందం జిల్లా జనరల్ సెక్రెటరీ వీరేశం కోశాధికారి ప్రభు కుమార్ శెట్టి శ్రీకాంత్ తప్ప నత్తటి సందీప్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఒక క్రీడాంశాన్ని ఎంచుకోవాలి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,20)**



ధన్వాడ: క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఆరోగ్యం సమకూరుతాయని ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్, కొండాపూర్ గిరిజన గురుకులం ప్రిన్సిపల్ ఎం. రాజారాం అన్నారు. సోమవారం కొండాపూర్ గిరిజన గురుకులంలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపును వారు ప్రారంభించారు. ఈనెల 29 వరకు జరగనున్న ఈ క్యాంపులో విద్యార్థులకు నెట్ బాల్, కరాటే అంశాల్లో మెలకువలు నేర్పుతారు. ఈ శిబిరానికి కొండాపూర్, పెద్దమందడి, మన్ననూరు గిరిజన గురుకులాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని అంశాలలో చురుకుగా ఉంటారని తెలిపారు. తమ నిత్యజీవితంలోనూ ఎదురయ్యే సమస్యలను సులువుగా పరిష్కరించుకుంటారని పేర్కొన్నారు. గురుకులం ప్రిన్సిపల్ ఎం. రాజారాం మాట్లాడుతూ గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి ఆదేశాల మేరకు కరాటేలో కూడా విద్యార్థులకు శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో తమ ఇంటర్ విద్యార్థులు 98% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సీనియర్ లెక్చరర్ జి. లక్ష్మయ్య మాట్లాడుతూ శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. నెట్ బాల్ అకాడమీ కోచ్ డాక్టర్ రాంమోహన్ గౌడ్ మాట్లాడుతూ గిరిజన గురుకుల లో మెరికల్లాంటి క్రీడాకారులు ఉన్నారని తెలిపారు.

# పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి....

– మధ్యాహ్న భోజనం నుంచి, పారిశుద్ధ్య, మరుగుదొడ్లు సమగ్ర తనిఖీ....– జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....





**మెదక్ /కొల్చారం ఏప్రిల్20(అక్షర కలం):-**

పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల మైనారిటీ బాలికల పాఠశాల, మరియు వసతి గృహమును మెదక్ మున్సిపల్ శ్రీమతి రాధిక భూపతి రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ఉపాధ్యాయునులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు , పారిశుద్ధ్యం మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు.వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అదే విధంగా, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల ను పరిశీలించి, మరుగుదొడ్లకు డోర్ల మరమ్మత్తుల పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత ఉపాధ్యాయులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత: నారాయణపేట సీఐ శివశంకర్



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,20)**

నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని విఠలాపూర్ గ్రామ శివారులో పాడుబడిన ఇంట్లో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన పక్కా సమాచారంతో నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో దామరగిద్ద ఎస్ఐ రాజు, డిటి ఆనంద్, సిబ్బంది , రాత్రి సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో మొత్తం 510 బస్తాలు (238 క్వింటాళ్లు) రేషన్ బియ్యం మరియు ఒక డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) బియ్యం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తికి సంబంధించినదిగా గుర్తించారు.అతను గత కొన్ని రోజులుగా దౌల్తాబాద్ మండలం పరిధిలోని గ్రామాల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి ఇక్కడ దాచి కర్ణాటక రాష్ట్రంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు.పట్టుబడిన రేషన్ బియ్యం మరియు వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, డిటి పంచనామా పూర్తి చేసిన అనంతరం వెంకటేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు దామరగిద్ద ఎస్సై ఎస్ఐ రాజు వెల్లడించారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి.....

– జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 20(అక్షర కలం):-**



ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (74) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి నిర్వహించినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 2027 -పూర్తిగా డిజిటల్ జనగణన ..కలెక్టర్....

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 20(అక్షర కలం):-**

2027 – డిజిటల్ జనగణన అని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్అన్నారు. సోమవారం కౌడిపల్లి మండ లంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్యుమరేటర్ సూపర్వైజర్లకు జనగణన–2027 నిర్వహణలో భాగంగా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్లుకు దిశా నిర్దేశం చేశారు.శిక్షణలో ప్రతి అంశాన్ని అవగాహన కల్పించుకోవాలన్నారు ఈ శిక్షణ మూడు రోజులు పాటు కొనసాగుతుందని ప్రశ్నలు సమాధానాల రూపంలో జనగణన కుసంబంధించివారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, సంబంధిత ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

**అక్షర కలం గద్వాల :**



సంక్షేమ వసతి గృహాలను సంబంధిత సిబ్బంది శుభ్రంగా ఉంచుకుంటేనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటారని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 20



నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో అదనపు కలెక్టర్ సోమవారం గద్వాలలోని బీసీ బాలికల సంక్షేమ వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని వంటశాలను, స్నానపు గదులు, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులకు ఎప్పటికప్పుడు రుచికరమైన వంటలను వండించి పెట్టాలన్నారు. వసతి గృహ వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారికి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రస్తుతం అక్కడ కల్పించిన సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు. వసతిగృహ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఇలాగే ఎల్లప్పుడూ సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు వార్డెన్ కు, అక్కడి సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుశిత , వసతి వార్డెన్ ప్రమీల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి.



**గద్వాల అక్షర కలం**

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు తో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ వారం వివిధ సమస్యలపై మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణిలో మన జిల్లాకు సంబంధించి మొత్తం 111 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955